క్లుప్తంగా

రైతుబజార్లలో కూరగాయల ధరలు



దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో...) టమోటా 11, వంకాయ 35, బెండ 28, పచ్చి మిర్చి 35, కాకర 23, బీర 18, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 13, క్యారెట్ 37, దొండ 23, ఆలు 21, ఉల్లి 24, గోకర 23, దోస 13, సొర 11, పొట్ల 16, అరటి 9, చిక్కుడు 55, అర్వి 35, మునగ 28, చిలగడదుంప 45, బీట్‌రూట్ 18, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 45, కాప్సికమ్ 50. బుధవారం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

కన్స్యూమర్ రైట్స్ కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్ నాయక్



శ్రీనివాస్ నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న సినీ హీరో సుమన్

నాగోలు: కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎల్‌బీనగర్‌కు చెందిన ధరావత్ శ్రీనివాస్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (అసరా) ఫౌండర్, చైర్మన్ హబీబ్ సుల్తాన్ అలీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులపై వారికి అవగాహన కల్పిస్తామని, వారు మోసపోకుండా ఉండేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

మైక్‌సెట్ విరాళం



జక్కిడి రఘువీర్‌రెడ్డిని సన్మానిస్తున్న నవశక్తి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు

మన్సూరాబాద్: మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్ (కాముని కాంత) కమ్యూనిటీహాల్‌లో నవశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు బీఆర్‌ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి రూ.30 వేల విలువగల మైక్‌సెట్‌ను మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంజాల జగన్, నగేష్‌యాదవ్, చిన్నాయాదవ్ పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

మలక్‌పేట: మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ సోమవారం రాత్రి గణేశ్ మండపాలను సందర్శించారు. అస్మాన్‌ఘడ్, సలీంనగర్, మూసారంబాగ్, దిల్‌సుఖ్‌నగర్, శాలివాహననగర్ ప్రాంతాల్లోని మండపాల వద్ద డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ చేయించారు. మండప నిర్వాహకులకు, ఉత్సవకమిటీ సభ్యులకు ఇన్‌స్పెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండపం వద్ద కాపలా ఉండటానికి వలంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. తనిఖీల్లో ఎస్‌ఐ జయంత్, సిబ్బంది పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి బీజేపీని పటిష్టపర్చాలి

సైదాబాద్: హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలలో బూత్‌స్థాయి నుంచి బీజేపీని పటిష్ట పరిచేలా నాయకులు కృషి చేయాలని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోక్‌సభ పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల విస్తారక్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్లలో పూర్తిస్థాయి కమిటీలు నియమించి, నాయకులు చురుగ్గా పనిచేసేలా విస్తారక్‌లు కృషి చేయాలన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఈనెల 26 నుంచి అక్టోబర్ 2వరకు ప్రవాస్ యోజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గోలి మధుసూదన్‌రెడ్డి, పాండు యాదవ్, రఘునందన్ యాదవ్ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు



సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు



చెరువులోని చెత్తను తొలగిస్తున్న దృశ్యం

నేటి నుంచి సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనం

చైతన్యపురి: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై వినాయక విగ్రహాల నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలో హుస్సేన్‌సాగర్ తర్వాత అత్యధికంగా గణనాథులను వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి ఇక్కడికి తరలిస్తుంటారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది మినీట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సరూర్‌నగర్ కట్టపై ఇప్పటికే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఆయా శాఖలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల 3వ రోజు గురువారం నుంచి ఇక్కడికి వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందుగా రెండు క్రేన్లను సిద్ధంగా ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. మరోపక్క సరూర్‌నగర్ చెరువు నీటిలోని చెత్త తొలగింపు, పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు.

తరలించని సిల్ట్...

చెరువు నీటిలోని చెత్త, పూడిక తీత పనులు చేపట్టినప్పటికీ తొలగించిన చెత్త కుప్పలు చెరువు ఒడ్డున అలాగే దర్శనం ఇస్తున్నాయి. ఎప్పటికప్పుడు సిల్ట్‌ను తరలించకపోతే తిరిగి చెరువు నీటిలో కలిసే అవకాశం ఉందని స్థానికులు తెలియజేస్తున్నారు. ఇప్పటి వరకే నిమజ్జన ఏర్పాట్లు పూర్తి కావాల్సి ఉండగా ఈసారి ఆలస్యంగా పనులు ప్రారంభించారని కొందరు విమర్శిస్తున్నారు. సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, కట్టపై రహదారులపై టైల్స్ ఊడిపోయి గుంతలమయంగా మారాయిని తెలిపారు.

సీసీ కెమెరాలతో నిఘా....

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయనున్నట్టు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలతో పాటు మరో 45 ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను ఆమోదించడం చారిత్రాత్మకం



ఆర్‌కేపురంలో ప్రధాని చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న రాధా ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాన మంత్రి మోదీ ప్రవేశపెట్టి సభ్యులచే ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన సందర్భంగా కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సుమారు మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదింప చేసిన ఘనత ప్రధాన మంత్రి మోదీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శులు కందుకూరు సుదర్శన్, వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్ యాదవ్, రమేశ్ గౌడ్, శ్రీను, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు సుమ, ప్రధాన కార్యదర్శి షకీరా, సునీత, మీనా తదితరులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి



మహిళా నేతలకు నియామక పత్రాలు అందజేస్తున్న పెద్దవూర బ్రహ్మయ్య

సైదాబాద్: రజకులను చైతన్యవంతం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ గాడ్గే రజక సంఘం అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం సైదాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగాన్ని నియమించారు. గాడ్గే రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా బంగారు గీత, కన్వీనర్‌గా ప్రేమలత, ఉపాధ్యక్షురాలిగా ప్రియాంక, అధికార ప్రతినిధిగా ధన తులసి, సెక్రటరీలుగా మంజుల, అపర్ణ, ఎల్‌బీనగర్ సంఘం అధ్యక్షురాలిగా రేణుక, ప్రధాన కార్యదర్శిగా అనిత నియమితులయ్యారు. వారికి ఈ మేరకు బ్రహ్మయ్య నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు వడ్నాల మడేల్, నిరంజన్, పున్నం రాములు, లక్ష్మణ్, మహేష్, నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



ఎల్బీనగర్: ఎల్బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సౌజన్యంతో ఎల్బీ నగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పులిగిళ్ళ శ్రీనివాస్‌చారి విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ఎల్‌బీ నగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పర్వతం శ్రీనివాసాచారి, గౌరవ అధ్యక్షుడు నాగోజు రామాచారిలు విశ్వకర్మ భగవాన్ ఉత్సవ పంచలోహ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. యజ్ఞ మహోత్సవానికి విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు చిట్టనోజు ఉపేంద్ర చారి, తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ ఆచార్యులు, రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు క్రిష్ణమాచారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి అందోజు దయానంద చారి, ప్రచార కార్యదర్శి చెన్నోజు రవికిరణ్ చారి, రాష్ట్ర మనుమయ సంఘం ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖరాచారి పాల్గొన్నారు. విశ్వకర్మ భగవాన్ లడ్డును నాగోజు రామాచారి వేలం పాటలో రూ. 29 వేలకు దక్కించుకున్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

నాగోలు: ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మహాజన సోషలిస్టు పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్‌నగర్ తహసీల్దార్ కృష్ణయ్య కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు తెలుగు నేలపై మాదిగ ఉపకులాల భవిష్యత్ అయిన ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీ సాధనకు పోరాటలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ప్రకాష్ మాదిగ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, డివిజన్ నాయకులు రాజు శేఖర్, బుచ్చన్న, రవి, చిరంజీవి పాల్గొన్నారు.

జీఎస్‌ఐ అత్యుత్తమ జియోసైన్స్ సంస్థ

జీఎస్‌ఐ డీజీ జనార్దన్ ప్రసాద్



శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న జీఎస్‌ఐ డీజీ జనార్దన్ ప్రసాద్, ఏడీజీ వెంకటేశ్వర్‌రావు

మన్సూరాబాద్: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్‌ఐ) అత్యుత్తమ జియోసైన్స్ ఆర్గనైజేషన్ అని, వివిధ జియోసైన్స్ అంశాల్లో అద్భుతమైన అధికారుల బృందాన్ని కలిగి ఉందని జీఎస్‌ఐ డైరెక్టర్ జనరల్ (డీజీ) జనార్దన్ ప్రసాద్ అన్నారు. బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (జీఎస్‌ఐటీఐ)లో 47వ బ్యాచ్ జియోలజిస్ట్స్, 14వ బ్యాచ్ జియోఫిజిస్ట్స్, 18వ బ్యాచ్ కెమిస్ట్ ఓరియంటేషన్ కోర్సు ప్రారంభోత్సవం సోమవారం నిర్వహించారు. డీజీ జనార్దన్ ప్రసాద్‌తో పాటు జీఎస్‌ఐ ఏడీజీ సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, డీడీజీ డాక్టర్ మథ్యూజోసఫ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ, జీఎస్‌ఐ అభివృద్ధిలో భాగమైనందుకు అధికారులు గర్వపడుతున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా పనిచేసేందుకు ట్రైనీ అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. సమయపాలన, చిత్తశుద్ధ ఉండాలని కోరారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన కంబైన్డ్ జియోసైంటిస్ట్స్ పరీక్ష ద్వారా మొత్తం 127 మంది భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

రాచకొండ సీపీకి ఆహ్వానం



చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ పీ అండ్ టీ కాలనీలో ఏర్పాటు చేసిన 36 అడుగుల మట్టి గణేశుడి విగ్రహాన్ని సందర్శించాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్‌ను ఆహ్వానిస్తున్న మండప నిర్వాహకులు చంద్రశేఖర్ యాదవ్, రమణారెడ్డి.

క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



బ్యాడ్మింటన్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నాగోలు: క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నాగోలు డివిజన్ జైపురి కాలనీలోని ఎస్‌ఎస్ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన షెటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్–2023 పోటీలు సోమవారం ముగిశాయి. రాత్రి జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు నగదు పురస్కారం, జ్ఞాపికలు అందజేశారు. 40 ప్లస్ విభాగంలో మొదటి స్థానంలో గణేష్, బుద్దూస్, రెండో స్థానంలో విక్రం, గోపి, పురుషుల ఓపెన్ విభాగంలో తొలి స్థానం భవధీర్, జనత్, రెండో స్థానంలో అభిషేక్, ఫణి విజేతలుగా నిలిచారు. 70 ప్లస్ విభాగంలో స్వామి, సురేష్ తొలి స్థానం, రెండో స్థానంలో గౌతం, గోపి, సత్య నిలిచారు. నిర్వాహకులు ప్రశాంత్, యాదిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృత్తి

హయత్‌నగర్: కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాద వశాత్తూ చెరువులో పడి మృతి చెందిన ఘటన మంగళవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బీహార్ రాష్ట్రం, చెప్పాడ జిల్లా, హట్పూర్‌కు చెందిన రాజా సహానీ అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్ గ్రామంలో కుటుంబంతో కలిసి నివసిస్తూ అక్కడే ఓ టింబర్ డిపోలో పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో కూరగాయలు ఇచ్చి కాల కృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలోని ఎర్రకుంట చెరువు వద్దకు వెళ్లాడు. ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతికారు.

మంగళవారం సాయంత్రం ఎర్రకుంట చెరువులో రాజా సహానీ మృతదేహం బయట పడింది. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పార్వతీ పుత్రా! ప్రణామం



చైతన్యపురి కమలానగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు



సాహెబ్‌నగర్‌లోని శ్రీరామ గణేష్ యూత్ అసోసియేషన్ మండపంలో... మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న

- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి
- ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- వినాయక నామస్మరణతో మార్మోగుతున్న కాలనీలు
- మండపాల సందర్శనకు తరలివస్తున్న భక్తులు



వనస్థలిపురంలో.. అభిమన్యు యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఎండుకొబ్బరి కుడకలు, రుద్రాక్షల గణపతులు

ఎల్బీనగర్/ మలక్‌పేటజోన్ బృందం: వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని సోమ, మంగళవారాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లు, కాలనీలు, బస్తీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణేశుడి విగ్రహాలను ప్రతిష్ఠించి కుడుములు, పాయసం, ఇతర పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి పార్వతీ పుత్రుడికి ఘనంగా పూజలు చేశారు. మండపాల్లో వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలను చూసేందుకు భక్తులు తరలి వస్తున్నారు. మండపాల పరిసరాలు భక్తుల జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై నినాదాలతో మార్మోగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు మండపాలకు వచ్చి గణనాథుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



వనస్థలిపురంలో ... చింతల రవికుమార్ తదితరులు



హస్తినాపురం విశ్వేశ్వరాయ ఇంజినీర్స్ కాలనీలో..



నాగోల్ జైపురి కాలనీ భాగ్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో..



కొలను శివారెడ్డి కాలనీలో..



పల్టాన్‌లో బీజేపీ కార్యవర్గ సభ్యుడు వంజరి వినోద్‌కుమార్, తదితరులు



సైదాబాద్ ఏపీఏయూ కాలనీలో.. కాలనీ అధ్యక్షుడు మడిగెల విజయ్ భాస్కర్‌రెడ్డి



ఆర్‌కేపురం నారాయణ స్కూలో... ఆర్‌ఐ రవిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ



అల్కాపురి వెల్ఫేర్ అసోసియేషన్ మండపంలో.. దేప సురేఖా భాస్కర్‌రెడ్డి దంపతులు



ఉప్పరిగూడలోని మండపాన్ని సందర్శించిన సౌత్‌ఈస్ట్ డీసీపీ రూపేష్




కుర్మగూడ హనుమాన్ గుడిలో.. మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్ తదితరులు

టైర్ పేలి కారు పల్టీ: ముగ్గురికి స్వల్పగాయాలు

నాగోలు: టైర్ పేలి కారు పల్టీ కొట్టిన ప్రమాదంలో ముగ్గురు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్‌బీనగర్ నుంచి విజయవాడ వైపు అతివేగంగా వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ కిందకు రాగానే ఒక్కసారిగా టైర్ పేలిపోయింది. దీంతో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులకు స్వల్పగాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ ప్రజల కలలు సాకారం

ఏఐసీసీ జనరల్ సెక్రటరీ అజయ్ మాకెన్



కరపత్రాలు విడుదల చేస్తున అజయ్ మాకెన్, చేకోలేకర్ శ్రీనివాస్

మలక్‌పేట: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారమవుతాయని ఐఏసీసీ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మాజీమంత్రి అజయ్ మాకెన్ అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మలక్‌పేట ఇన్‌చార్జి చేకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నియోజవర్గంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూసారంబాగ్‌లోని జ్ఞానదీప్ టవర్స్‌లో అపార్ట్‌మెంట్ వాసులను కలిశారు. తుక్కుగూడ విజయభేరి మహాసభలో సోనియాగాంధీ ప్రకటించిన గ్యారంటీ కార్డు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, కౌలురైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు రైతు భరోసా పథకం కింద అందిస్తామన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతి నెలా రూ.2500, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మలక్‌పేటలో మస్లిస్‌కు చెక్ పెట్టడం ఖాయమన్నారు. పాలక వర్గాలకు పేదలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్‌తో గెలుపుతోనే పేదల జీవితాలలో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు లింగాల శ్రీనివాస్‌గౌడ్, మదన్‌బాబు, గంట్లకృష్ణ, జాఫర్, సోహెల్, అశ్వక్, అసోసియేషన్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి, ప్రెసిడెంట్ రవీందర్, జనరల్ సెక్రటరీ రఘువేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT : L. B. NAGAR
G.W.OP. No. 85 OF 2023

Between:
Smt. Nilangekar Leena, W/o. Late Pawar Nagesh Kumar, Aged 39 years occ: House wife, R/o H.No.1-51/20/2/1, Bank Colony, Road No.4, Nizamabad. ...Petitioner

AND

All Concerned ...Respondents

To,
All Concerned ..Respondents

Please take notice that, petitioner herein i.e. Smt. Nilangekar Leena W/o. Late Pawar Nagesh Kumar has filed G.W. O.P. 85/2023 on the file of Hon'ble Principal District Judge, Ranga Reddy District, under sec. 29 of the Guardian and Wards Act, 1890 seeking permission to sell the suit schedule property of her minor children i.e. **(1) Aditya Om Pawar and (2) Pawar Lavya Sai** now aged 17 years and 15 years respectively i.e. in respect of Flat No.304 in Third Floor, H.No. 11-20-37/304 "Rammohan Tower's" having plinth area 700 Square Feet, with undivided share of land 32 Sq. Yards or 26.75 Sq. Meters, out of total 1200 Sq. Meters, on Plot No.37 in Sy.No.5 situated at HUDA Complex, Saroornagar (V&M) GHMC L.B.Nagar Circle, Ranga Reddy District, bounded by: **North:** Flat No. 301 **South:** Flat No. 305, **East:** Open to sky; **West:** Corridor, which was acquired by late Pawar Nagesh Kumar through registered Sale Deed No. 6966/2013 dated. 30-12-2013 since he died on 18-11-2019 leaving behind the petitioner and her two sons as his legal heirs in respect of schedule property. As such you (general public) are hereby intimated that if anybody is having any objection or claim over the above said property or objection for such alienation may respond immediately and appear before the Hon'ble Principal District Judge, Ranga Reddy District, at L. B. nagar on **06-10-2023** at 10-30 A.M. for filing objections if any, failing which the matter will be decided ex-parte.

(AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
Sd/- **K. Seetharama Rao**, Advocate, # 1-3-183/40/68/c/2, Gandhinagar, Hyderabad -80. Cell:99481 30900